వివిధ కోర్సుల పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఎనిమిదో సెమిస్టర్ మేకప్, బీసీఏ ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ మెయిన్, ఇతర సెమిస్టర్ బ్యాక్‌లాగ్, సప్లిమెంటరీ పరీక్షలను ఈనెల 28వ తేదీ నుంచి, ఎంఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ ఆడియాలజీ, ఎమ్మెస్సీ స్పీచ్ లాంగ్వేజ్ ప్యాథాలజీ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 28వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో వచ్చే నెల 3వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఉస్మానియా లాంగ్వేజ్ సర్టిఫికెట్ కోర్సు, ప్రీ డిగ్రీ కోర్స్, బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్ కోర్సుల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును వచ్చే నెల 10వ తేదీలోగా, రూ.500 అపరాధ రుసుముతో 18వ తేదీవరకు చెల్లించవచ్చని చెప్పారు. బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 17వ తేదీ వరకు, రూ.200 అపరాధ రుసుముతో 20వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

జనావాసాల మధ్య గోదాం తొలగించాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు కాలనీవాసుల వినతి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి సమస్యలను వివరిస్తున్న రేణుకానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీవాసులు

బేగంపేట్, జనవరి 24: జనావాసాల మధ్య ఉన్న గ్యాస్ గోదాంను వెంటనే తొలగించాలని అమీర్‌పేట్ డివిజన్ రేణుక నగర్ వాసులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో రేణుక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని కాలనీవాసులు వినతిపత్రంలో తమ ఆందోళన వ్యక్తం చేశారు. నివాసాల మధ్యనున్న మాలిక్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీకి చెందిన గ్యాస్ గోదాంను తొలగించాలని తాము ఎన్నో ఏండ్ల నుంచి అధికారులను కోరుతూ వస్తున్నామని అన్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్యాస్ సిలిండర్లతో గోదాంకు వచ్చే భారీ వాహనాలు సిలిండర్ హోం డెలివరీ ఇచ్చే ట్రాలీల రాకపోకలతో తమ కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బంది కరంగా మారిందని పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన రాత్రి గ్యాస్ గోదాం ఆవరణలోని చెత్త కుప్పలో మంటలు అంటుకున్నాయని, దీంతో కాలనీవాసులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారని పేర్కొన్నారు. అప్రమత్తమైన స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పిందని వివరించారు. తక్షణమే గోదాంను కాలనీ నుంచి తరలించేలా చర్యలు తీసుకొని తమను ప్రమాదాల నుంచి రక్షించాలని ఈ సందర్భంగా కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంబంధిత అధికారుల దృష్టికి సమస్య తీవ్రతను తీసుకెళ్లి గోదాం తరలించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హన్మంతరావు, సంతోష్‌మణికుమార్, బలరాం, జితేందర్ శుక్లా, సుమిత్‌సింగ్, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహిళా నాయకురాలు మృతి


లావణ్య మృతదేహానికి నివాళిలర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, జనవరి 24: భోలక్‌పూర్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కె.లావణ్య (42) గుండెపోటుతో మృతి చెందారు. గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం రాత్రి కన్నుమూశారు. ఆమెకు భర్త నరహరి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. లావణ్య మరణ వార్త తెలియగానే సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి లావణ్య మృతదేహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళిలర్పించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే మంచి నాయకురాలిని కోల్పోయామని తలసాని అన్నారు. లావణ్య కుటుంబానికి తాను అండగా ఉంటానని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు జి.పవన్‌కుమార్‌గౌడ్, వెంకటేశన్ రాజు, కె.లక్ష్మిపతి, ఏసూరి మహేశ్, రాంబాబు, మహేందర్, శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్, వెంకట్, నాగలక్ష్మి, అనిత, సరిత, లక్ష్మి, తదితరులు నివాళిలర్పించారు.

మానవత్వాన్ని చాటిన జనహిత సేవా ట్రస్ట్

బన్సీలాల్‌పేట్ శ్మశానవాటిక వద్ద కుమారుడి మృతదేహంతో బెంగాలీ దంపతులు

బన్సీలాల్‌పేట్, జనవరి 24: గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందిన చిన్నారి అంత్యక్రియలు నిర్వహించి జనహిత సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ మానవత్వాన్ని చాటుకున్నది. పూర్తి వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖానలో పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బిహార్ జిల్లాకు చెందిన హితేన్ బర్మన్, పూర్ణిమ బర్మన్ దంపతులు జనహిత సేవా ట్రస్ట్ సంస్థ విశ్రాంతి కేంద్రంలో ఆశ్రయం పొందుతున్నారు. వారి కుమారుడు ఆదిత్య (4 నెలలు) పుట్టుకతోనే లివర్, శ్వాస సమస్యలతో ఉండగా, చికిత్స కోసం గాంధీ దవాఖానలో చేర్పించారు. వైద్యం అందించినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం బాలుడు మృతి చెందాడు. తమ వద్ద డబ్బులు లేవని, మృత దేహంతో స్వగ్రామానికి వెళ్లలేమని వారు జనహిత సిబ్బంది అశ్విని, శంబుకు వివరించారు. వారి ఆవేదనకు రియల్ వివేక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎం.శ్రీనివాస్ స్పందించారు. అంబులెన్స్‌లో బన్సీలాల్‌పేట్‌లోని నాగన్నకుంట శ్మశానవాటిక ఇన్‌చార్జి శంకర్ సహకారంతో చిన్నారి అంత్యక్రియలు నిర్వహించారు. బెంగాల్ నుంచి వచ్చిన తమకు ఇక్కడ ఎవరూ తెలియదని, కుమారుడిని కోల్పోయి రోదిస్తున్న తమకు అండగా నిలిచిన జనహిత సేవా ట్రస్ట్ అధ్యక్షుడు నర్సింహమూర్తి, రియల్ వివేక్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, శ్మశానవాటిక ఇన్‌చార్జి శంకర్‌ను పలువురు అభినందించారు.

రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకోవాలి

చిక్కడపల్లి, జనవరి 24: రాజ్యాంగ ఫలాలను ప్రతిఒక్కరూ అందిపుచ్చుకొని చైతన్యం కావాలని, తద్వారా సామాజిక సాధికారత సాధించాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం అన్నారు. రాజ్యాంగం 75 ఏండ్లు నిండిన సందర్భంగా పూలే-అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, ప్రజా పర్యవేక్షణ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'భారత రాజ్యాంగం-సామాజిక సాధికారత' అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడారు. భావ ప్రకటన, స్వేచ్ఛ, సమానత్వపు హక్కులు కల్పించేది రాజ్యాంగమేనని అన్నారు. పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ కన్వీనర్ సత్యబాబు బోస్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా రాజ్యాంగంలో అనేక అధికరణలు పొందుపరిచారని అందులో భాగమే పౌర హక్కుల చట్టమని పేర్కొన్నారు. రాజ్యంగ బద్ధంగా దళితుల, గిరిజనుల కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ అమలులో చిత్తశుద్ధ లేకపోవడం మూలంగా ఇంకా వివక్ష, అంటరానితనం, అసమానతలు కొనసాగుతున్నాయని అన్నారు. మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రచయిత జిలుకర శ్రీనివాస్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు, భాస్కర్ నాయక్, దిడ్డి యాదయ్య, కొమ్ము తిరుపతి, దిరావత్ రాజేష్‌నాయక్, రమేశ్, శ్రీశైలం, రఘుపతి, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం

ఎమ్మెల్యే పద్మారావుకు పలువురి పరామర్శ

పద్మారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న సినీ నటుడు సుమన్

సికింద్రాబాద్, జనవరి 24: ఇటీవల హృదయ సంబంధిత చికిత్స చేయించుకొని కోలుకుంటున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్‌ను శుక్రవారం మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలుసుకొని పరామర్శించారు. ప్రణాళికా బోర్డు మాజీ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు బీలక్ష్మి రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ చైర్మన్లు రాకేశ్‌కుమార్, వాసుదేవరెడ్డి, ప్రముఖ సినీ నటుడు సుమన్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్‌తో సహా పలువురు నేతలు పద్మారావును పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అడ్డగుట్ట: సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం కలిసి పరామర్శించారు. పద్మారావుగౌడ్ త్వరగా కోలుకొని ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. పద్మారావును పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, మహ్మద్, వసంత, అమర్ బాన్సోడే, రామప్పచారి, దేవయ్య, ఎల్లయ్య, ఇస్మాయిల్, రజిని ఉన్నారు.

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ దేవరాజ్‌ను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సన్మానించారు. త్వరలో జరగనున్న ఐసీసీ క్రికెట్ టోర్నమెంట్‌కు భారత జట్టుకు మేనేజర్‌గా నియమితులైన సందర్భంగా దేవరాజ్ శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాద పూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా దేవరాజ్‌ను శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలిపారు. **- బేగంపేట్, జనవరి 24:**

నేడు, రేపు ప్రఖ్యాత మెజీషియన్ దయానిధి మ్యాజిక్ షో

మారేడ్‌పల్లి, జనవరి 24: సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో ప్రపంచ ప్రఖ్యాత మెజీషియన్ దయానిధి మ్యాజిక్ షో ఈనెల 25, 26వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రియా కల్చరల్ ఆకాడమి వ్యవస్థాపకుడు కార్తికేయన్ తెలిపారు. మెజీషియన్ దయానిధితో కలిసి శుక్రవారం సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి చెందిన మొదటి వరల్డ్ చాంపియన్ దయానిధి మోడ్రన్ మ్యాజిక్‌తో ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు మొదటి షో, 7 గంటలకు రెండో షో, రెండు రోజుల పాటు అలరించనున్నారని తెలిపారు. మ్యాజిక్ ద్వారా విద్యార్థులకు, యువతకు గ్యాంబ్లింగ్ లాంటి మోసాల బారిన పడకుండా ఒక మెసేజ్ కూడా అందిస్తామని చెప్పారు. విద్యార్థులకు టిక్కెట్‌లో 50 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ బుక్ మై షో, పేటీఎం ద్వారా హరిహర కళాభవన్‌లో బుకింగ్ కౌంటర్‌తో పాటు, అలాగే 89774 48874 నంబర్లకు ఫోన్ చేసి బుక్ చేసుకోవచ్చునని వివరించారు.

సామాజిక న్యాయానికి మారుపేరు కర్పూరి

కర్పూరి ఠాకూర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజ్యాధికార సమితి వ్యవస్థాకుడు దాసు సురేశ్, తదితరులు

చిక్కడపల్లి, జనవరి 24: సామాజిక న్యాయానికి మారుపేరు కర్పూరి ఠాకూర్ అని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాకుడు దాసు సురేశ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి బీసీ రాజ్యాధికార సమితి కార్యాలయంలో శుక్రవారం జననాయక్ కర్పూరి ఠాకూర్ 101 జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కేవలం నినాదం కాదని, అది బలహీన వర్గాల జీవన విధానమని ఆనాడే కర్పూరి ఠాకూర్ వెల్లడించారని తెలిపారు. బీసీ రాజ్యాకార సమితి మార్గ దర్శకుడు నారగోని మాట్లాడుతూ సామాజిక న్యాయం, విద్య అట్టడుగు వర్గాల సాధికారత పట్ల కర్పూరి ఠాకూర్ నిబద్ధత బీహార్ రాష్ట్రంలో, దేశం మొత్తంపై శాశ్వత ప్రభావాన్ని చూపిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి గ్రేటర్ అధ్యక్షురాలు బండారి పద్మతి, దుర్గేష్, కిషోర్, నరేశ్, కర్నాకర్, రాధిక, భాగ్యలక్ష్మి, లక్ష్మి, శారదమ్మ, రవీందర్, నాగమణి, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

డీడీఎంఎస్‌లో వొకేషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 24: దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవతరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్‌ల్యాబ్ టెక్నీషియన్, పర్‌ఫ్యుజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. కోర్సుల్లో చేరేందుకు ఫిబ్రవరి 5వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 83090 37134, 63058 95867 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడు లష్కర్‌లో విద్యుత్ ఉండని ప్రాంతాలు

బేగంపేట్, జనవరి 24: విద్యుత్ లైన్ల లో తలెత్తిన సాంకేతిక లోపాలు, ట్రిమ్మింగ్ కారణంగా మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు (శనివారం) విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్యారడైజ్ విద్యుత్ శాఖ ఏడీఈ అధికారులు తెలిపారు. జమిస్తాన్‌పూర్, ఉస్మానియా యూనివర్సిటీ సబ్‌స్టేషన్ సంజీవపురం ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మధురానగర్ ఎస్ఆర్ ఆసుపత్రి, సంజీవపురం, శ్రీనివాస్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపి వేస్తారు. అలాగే ఎస్పీ కాలేజ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు టీఆర్ అపార్ట్‌మెంట్, ఎల్లమ్మ టెంపుల్, స్కందగిరి ఏరియా, బ్రూక్‌బాండ్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుంది. మెట్టుగూడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు మెట్టుగూడ పార్కు, బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్, అశోక లైబ్రరీ, బొందలగడ్డ, కృపా అపార్ట్‌మెంట్, స్కైలాబ్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట, జనవరి 24: దశలవారీగా డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అడ్డగుట్ట శాస్త్రినగర్‌లో సీసీరోడ్డు నిర్మాణ పనులకు జీహెచ్ఎంసీ అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కరానికి అన్నివిధాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ తివారీ, బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, సత్తయ్యగౌడ్, మనోహర్, వసంత, అమర్ బాన్సోడే, నర్సింగ్, దేవయ్య, రామప్పచారి, రజిని, భాగ్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

చెన్నైకి గంజాయి సరఫరా

- నిందితుడి నుంచి 12కిలోల గంజాయి స్వాధీనం
- పరారీలో మరో నిందితుడు

మారేడ్‌పల్లి, జనవరి 24: విశాఖపట్నం నుంచి చెన్నైకి రైల్లో రూ.3లక్షల 7వేల 350 విలువ చేసే 12కిలోల గంజాయి తరలిస్తున్న నిందితుడిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. రైల్వే డీఎస్పీ ఎస్ఎన్ జావేద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని అలందూర్‌కు చెందిన మణి, అదే ప్రాంతానికి చెందిన అస్లాం (27) చిన్న నాటి నుంచి స్నేహితులు. స్థానికంగా ఎలక్ట్రీషియన్స్. వీరిద్దరికి మద్యం సేవించడం, సిగరెట్లు తాగడం అలాంటి అలవాట్లు ఉన్నాయి. 2021లో ఓ కేసులో అస్లాం ఏడాది జైలుకు సైతం వెళ్లివచ్చాడు. త రెండు రోజుల క్రితం నిందితులిద్దరూ ఓ ప్రాంతంలో కలుసుకొని గంజాయి సరఫరాలో తనకు సహకరిస్తే, సెల్‌ఫోన్ ఇప్పిస్తానని అస్లాంకు ఆఫర్ ఇచ్చాడు. దీంతో అతను ఒప్పుకోవడంతో ఈనెల 22న ఉదయం వీరిద్దరు కలిసి విశాఖపట్నం నుంచి 5 ప్యాకెట్లలో 12 కిలోల గంజాయిని తీసుకున్నారు. చెన్నైకి నేరుగా రైలు లేనందున విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. ఈనెల 23న ఉదయం 7:25 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్-2కు రైలు చేరుకుంది. చెన్నైకి వెళ్లేందుకు రైలు సమయాన్ని కనుకోవడానికి విచారణ కౌంటర్ వద్దకు నిందితుడు మణి వెళ్లాడు. ప్లాట్ ఫారంపై గంజాయి బ్యాగ్‌లతో ఉన్న నిందితుడు అస్లాం అనుమానాస్పదంగా కనిపించడంతో రైల్వే పోలీసులు తనిఖీలు చేసి.. గంజాయిని గుర్తించారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాన్ని అంగీకరించాడు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు గాలింపు చేపడుతున్నారు. కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

భాషా సంపదను పెంపొందించిన తిరుపతి వేంకటకవులు

ముషీరాబాద్, జనవరి 24: తెలుగు నాటకరంగాన్ని దశదిశలా వ్యాప్తి చేసి తెలుగు భాషా సంపదను పెంపొందించిన ఘనత తిరుపతి వేంకటకవులు సాహిత్య లోకానికి గురుతుల్యులని విశ్రాంత జస్టిస్ నాగమారుతిశర్మ అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న ఎందరో మహానుభావులు మధుర స్మృతుల్లో భాగంగా శుక్రవారం తెలుగు గ్రంథాలు, నాటక రచయితలు తిరుపతి వేంకటకవులు సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొని తిరుపతి వేంకటకవులు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వేంకటకవులుగా ప్రసిద్ధి పొందిన చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, దివాకర్ల తిరుపతి శాస్త్రి పలు సాంస్కృతిక తెలుగు భాషా కావ్యాలు రచించారని అన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జయసూర్య, గాయకులు నేదునూరి శ్యామకృష్ణ, జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న విశ్రాంత జస్టిస్ నాగమారుతిశర్మ

30న భామాకలాపం నృత్య ప్రదర్శన

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

చిక్కడపల్లి, జనవరి 24: సురస అకాడమీ, బెంగుళూరు, నవ్యనాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో 30న రవీంద్రభారతిలో కూచిపూడి నృత్యానికి మూల పరుషుడు సిద్ధేంద్ర యోగి రచించిన 'భామాకలాపం' నృత్య ప్రదర్శన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సమీర్ కులకర్ణి, నిష్టల సుధామాల తెలిపారు. కార్యక్రమ పోస్టర్‌ను శుక్రవారం చిక్కడపల్లి సమితి కార్యాలయంలో ప్రముఖ నృత్య గురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ బిస్మిల్లాఖాన్, యువ పురస్కార గ్రహీత వేదాంతం సత్య నరసింహశాస్త్రి, కర్ణాటక నృత్య కళాకారిణి మధుమతి కులకర్ణి, విదూషి రాజశ్రీ హెల్ల, నవ్యనాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

చిక్కడపల్లి: యువత అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించ గలరని పలువురు వక్తలు అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉన్న నియోకర్సర్ సొసైటీ 9వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ బొజ్జ భిక్షమయ్య, కార్యదర్శి జగదీశ్ మాట్లాడుతూ 9 ఏండ్లల్లో 13వేల మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్ ఇచ్చామని, 4500 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఎస్‌వీకే కార్యదర్శి ఎస్.వినయ్‌కుమార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్కూల్ ప్రిన్సిపాల్ విఠలాచారి, లెక్చరర్ శ్యామలాదేవి, టెక్ మహీంద్ర ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ రేచల్, కె.రాజయ్య కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యమంలో సంస్థ ప్రతినిధులు రాణాప్రతాప్, ఇందిర, సాత్విక, భవాని, వైష్ణవి, సుష్మ, మేఘన పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో ముందడుగు వేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 24: విద్యార్థినులు అన్నిరంగాల్లో ముందడుగు వేస్తేనే సమాజంలో తలెత్తుకొని జీవించే అవకాశం లభిస్తుందని పలువురు పేర్కొన్నారు. ఓయూ క్యాంపస్‌లోని ఆంధ్రమహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ వుమెన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు 'విపణి'ని శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సులో బెంగుళూరులోని నిమ్‌హాన్స్ ప్రొఫెసర్ గిరీశ్ నాగరాజరావు 'డైలాగ్స్ ఫర్ వెల్‌బీయింగ్' అంశంపై ప్రముఖ దంతవైద్